06ATP27_06ATP27.qxd 03-08-2024 PM 10:19 Page 1



## చేనేత పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకొస్తాం..

**- చేనేతల సమావేశంలో పరిటాల శ్రీరామ్ మామీ**

ధర్మవరం, జులై 3 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్

ధర్మవరం చేనేతల్ని ప్రపంచ పటంలో నిలిపిన హాండ్ లూమ్స్ వ్యవస్థ మసకబారుతోందని, దీనికి మళ్లీ పూర్వ వైభవం తీసుకొస్తామని ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చేనేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. హ్యాండ్‌లూమ్స్‌పై ఆధారపడ్డ చేనేతలు తమ సమస్యలు చెప్పుకుని ఆవేదన వ్యక్తం చేశారు. ముడిసరుకు ధరలు పెరిగిపోయాయని, కూలీ ధరలు కూడా పెరిగాయని, అందునా పవర్‌లూమ్స్ వలన హ్యాండ్ లూమ్స్‌కి గిరాకీ తగ్గుతోందన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా చేనేతలు ఈ సమస్యలు తన దృష్టికి తీసుకొస్తున్నారని, గత ప్రభుత్వ నిర్వాకం వలన చేనేతలకు మరింత అన్యాయం జరిగిందన్నారు. అందుకే ఇప్పుడు హ్యాండ్ లూమ్స్‌ను పరిరక్షించడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. త్వరలోనే చేనేత సమస్యలను మంత్రులు నారాలోకేష్, సత్యకుమార్, సవితమ్మ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకుందామన్నారు. చేనేత కార్మికుల పిల్లలకు ఉన్నత విద్యను అందించడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి.. ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని కోరుతామన్నారు. పార్టీలకతీతంగా పట్టణ స్థాయిలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, చేనేత సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించే విధంగా ముందుకు వెళ్తామని శ్రీరామ్ వారికి భరోసా కల్పించారు. చేనేత కార్మికులకు ఇంటి నిర్మాణంతోపాటు సొంత మగ్గం ఏర్పాటు చేసుకోవడానికి ప్రత్యేక వర్క్‌షెడ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

## రాయితీతో ఇచ్చే డ్రిప్, స్ప్రింక్లర్లకై రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోండి

**- ఉరవకొండ ఉద్యానశాఖ అధికారి టి.నెట్టికంటయ్య**

ఉరవకొండ, ఆగస్టు 3 ప్రభాతవార్త

2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ పథకం (ఏపీయంఐపీ) ద్వారా బోరు బావులు, విద్యుత్ కనెక్షన్ కల్గిన రైతులకు రాయితీతో డ్రిప్, స్ప్రింక్లర్లను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆసక్తిగల రైతులకు గ్రామ పంచాయతీల్లోని రైతు సేవా కేంద్రాల్లో వీఏఏ, వీహెచ్ఏ, వీఎస్ఏల ద్వారా వాటి కోసం ఆధార్-బయోమెట్రిక్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఉరవకొండ ఉద్యానశాఖ అధికారి టి.నెట్టికంటయ్య తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ రైతులు రిజిస్ట్రేషన్ కోసం ఆధార్ కార్డు నకలు, పొలం పట్టాదారు పాసు పుస్తకం నకలు, 1బి నకలు, రైతు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంకు ఖాతా పాసు పుస్తకం నకలు అవసరం అన్నారు. ఇదివరకు 5 ఎకరాల వరకు డ్రిప్, స్ప్రింక్లర్లకు 90శాతం రాయితీ, 5 ఎకరాలపైన భూమి ఉన్న రైతులకు 70శాతం రాయితీ లభించేదన్నారు. మరో 10 రోజుల్లో నూతన రాయితీలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందన్నారు. కరువు పీడిత రాయలసీమకు ప్రత్యేక రాయితీలు అమలు అయ్యే అవకాశాలు కనబడుతున్నాయని హెచ్‌వో టి.నెట్టికంటయ్య వివరించారు.

## చదువుతోపాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించండి

**- గురుకులంలో వైద్య శిబిరంలో డాక్టర్ తేజస్వి**

ఉరవకొండ, ఆగస్టు 3 ప్రభాతవార్త



విద్యార్థుల ఆరోగ్యంపై ఆరా తీస్తున్న వైద్యాధికారి డాక్టర్ తేజస్వి

విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వజ్రకరూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ తేజస్వి అన్నారు. మండల పరిధిలోని కొనకొండ్ల గ్రామంలోగల మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో శనివారం వైద్య శిబిరం నిర్వహించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ తేజస్వి మాట్లాడుతూ చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా, ఇతర కీటక జనిత వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. కలుషిత నీరు, ఆహారం వల్ల అతిసార ప్రబలుతుందని అతిసార లక్షణాలు కనబడితే ఓఆర్ఎస్ ద్రావణం, జింక్ మాత్రలు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జోనాథన్, ఆరోగ్య కార్యకర్త బాబావలి, సిబ్బంది పాల్గొన్నారు.

**బోడిసానిపల్లిలో తల్లిపాల వారోత్సవాల ర్యాలీ :** తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా 3వ రోజు వజ్రకరూరు మండల పరిధిలోని బోడిసానిపల్లి గ్రామంలో శనివారం అవగాహన సదస్సు, ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఏఎన్ఎంలు పద్మావతి, సుకన్య మాట్లాడుతూ నవజాత శిశువులకు తల్లిపాలు ఆరోగ్యాన్ని ఇస్తాయని, రోగ నిరోధక శక్తిని పెంచుతాయన్నారు. బిడ్డ జన్మించిన గంటకే తల్లి ముర్రుపాలు తాగించాలన్నారు. 6 నెలల వరకు బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త రమేష్‌బాబు, ఎంఎల్‌హెచ్‌పీ మణి, అంగన్‌వాడీ కార్యకర్త సువర్ణ, ఆశ కార్యకర్తలు శాంతమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## స్టోర్ డిపో ప్రారంభించిన జడ్పిటిసి



బియ్యం పంపిణీ చేస్తున్న జడ్పిటిసి

అగళి, ఆగస్టు 3 ప్రభాతవార్త

మండలకేంద్రమైన అగళిలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చౌక డిపోను జడ్పిటిసి ఉమేష్ శనివారం ప్రారంభించారు. చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రిచిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ.. చౌక డిపో ద్వారా బియ్యంతోపాటు ఇతర వస్తువులను రెండు మూడు నెలల్లో పంపిణీ చేయనున్ననట్లు తెలిపారు. ఇప్పటికే డిపోలో రాగులను కూడా సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాజన్న, రవికుమార్, కరియన్న, శివకుమార్, మారుతి, రంగనాథ్, పవన్, జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

## జూదరులు అరెస్టు

అగళి, ఆగస్టు 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని అల్లికెర పొలిమేరలో పేకాట జూదం ఆడుతున్న ఆరు మందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ వీరేష్ తెలిపారు. ఆరు మందిపై కేసు నమోదు చేశారు. వీరి నుంచి 6,340 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మండలంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. వీరి వెంట ఏఎస్ఐలు శ్రీరాములు, బషీర్ ఉన్నారు.

## ఉద్యోగం, డబ్బులు శాశ్వితం కాదు మంచి తనం శాశ్వితం

**- మంచి తనరానికి మారుపేరు వారి సేవలు : వెలుగు పిడి నరసయ్య**

**- ఘనంగా పదవీ విరమణ సన్మాన సభలో ఏపి నాగరాజు**

అగళి, ఆగస్టు 3 ప్రభాతవార్త



సన్మాన సభలో మాట్లాడుతున్న పిడి నరసయ్య



సన్మానం చేస్తున్న జడ్పిటిసి, పిడి

సమాజంలో హోదా, అధికారం డబ్బులు శాశ్వితం కాదని, వారు చేసిన సేవలు మంచితనమే శాశ్వితమని వెలుగు పిడి నర్సయ్య అభిప్రాయపడ్డారు. మండల కేంద్రమైన అగళి సిసిగా సేవలు అందించిన అంజయ్య పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మిగతా వెలుగు సిసిలతో ఏపిఎంలతో ఏసిలతో పోలిస్తే అంజయ్యకు 20వేల లోపే జీతం వచ్చేదని, కానీ తక్కువ జీతం వచ్చినా సేవలు మాత్రం అమోఘమన్నారు. సంఘంలోని పేద మహిళలకు వెలుగు డిఆర్‌డిఏ సంఘం నుంచి వచ్చే బ్యాంకు రుణాలు, సబ్సిడి రుణాలు, సిఎంఎఫ్, జీరో వడ్డీ రుణాలు వీటన్నింటిపై అవగాహన కల్పించి ఎప్పటికప్పుడు తన పనులను పూర్తి చేసి సేవలు అందించారని వారి సేవలను కొనియాడారు. ఒక చిన్న ఉద్యోగి పదవీ విరమణ సన్మానానికి జిల్లా నలుమూలల నుంచి అధికారులు విచ్చేశారంటే అతని మంచితనం అర్థం అవుతోందన్నారు. ఏపి నాగరాజు మాట్లాడుతూ.. చాలి చాలని జీతంతో దశాబ్దాలపాటు సంఘంలోని మహిళా సంఘ సభ్యులకు సేవలు అందించారని వారి సేవలు శ్లాఘనీయం అన్నారు. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మరో అతిథి జడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ.. లక్షల కొద్ది, వేలకొద్ది జీతాలు తీసుకునే వారికి సమానంగా అంజయ్య సేవలు అందించారని, మండలంలోని మహిళా సంఘ సభ్యులు, ఆనిమేటర్లు, ఏసిలు, ఏపిఎంలు, సిసిలు పదవీ విరమణ సన్మాన సభకు హాజరయ్యారు. జడ్పిటిసి ఉమేష్, పిడి నరసయ్య, ఏపి నాగరాజు, జిల్లాలోని ఏసిలు, ఏపిఎంలు, సిసిలు, ఆనిమేటర్లు, అంజయ్య, దంపతులకు శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ సైతం హాజరయ్యారు.

## ఉరవకొండ మండల తహాశీల్దార్‌గా ఎస్.మహబూబ్‌బాషా

**- సోమవారం బాధ్యతలు స్వీకరించనున్న తహాశీల్దార్**

ఉరవకొండ, ఆగస్టు 3 ప్రభాతవార్త



నూతన తహాశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా (ఫైల్‌ఫోటో)

మండల తహాశీల్దార్‌గా ఎస్.మహ బూబ్‌బాషా నియమితులయ్యారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో ఆయన గుత్తి తహాశీల్దార్‌గా విధులు నిర్వహిస్తుండగా ఎన్నికల సంఘం చేపట్టిన తహాశీల్దార్ల బదిలీల్లో భాగంగా ఆయన అన్నమయ్య జిల్లా పీలేరుకు బదిలీ అయ్యారు. కొత్త ప్రభుత్వం తహాశీల్దార్లను వారి సొంత జిల్లాలకు బదిలీ చేసిన క్రమంలో ఆయన ఉరవకొండ తహాశీల్దార్‌గా నియమితులుకాగా సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇదిలా ఉండగా ఎన్నికల ముందు వరకు ఉరవకొండ తహాశీల్దార్‌గా బాధ్యతలు నిర్వహించిన జి.శ్రీధర్‌మూర్తి ఎన్నికల బదిలీల్లో భాగంగా కర్నూల్ జిల్లా మంత్రాలయం తహాశీల్దార్‌గా బదిలీకాగా ఆయన్ను ఇప్పుడు పామిడి తహాశీల్దార్‌గా నియమించారు. కాగా విడపనకల్లు తహాశీల్దార్‌గా ఆర్.వి.సునీత బాయి, బెలుగుప్ప తహాశీల్దార్‌గా సి.షర్మిల, కూడేరు తహాశీల్దార్‌గా కె.మోహన్‌కుమార్, వజ్రకరూరు తహాశీల్దార్‌గా ఎస్.నయాజ్ అహమ్మద్ నియమితులయ్యారు.

## 6న జరిగే ప్రజా గాయకుడు గద్దర్ వర్ధంతిను జయప్రదం చేయండి

**- ఉరవకొండ నియోజకవర్గ గద్దర్ అభిమాన సంఘం**

ఉరవకొండ, ఆగస్టు 3 ప్రభాతవార్త

ఈనెల 6వ తేదీన ఉరవకొండ పట్టణంలోని కవితా హోటల్ కూడలిలో జరిగే ప్రజాగాయకుడు, విప్లవ కవి గద్దర్ ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి ఆయన అభిమానులు, కుల, ప్రజా సంఘాల నాయకులు, ఉద్యమకారులు తరలివచ్చి జయప్రదం చేయాలని ఉరవకొండ నియోజకవర్గ గద్దర్ అభిమాన సంఘం శనివారం ఒక ప్రకటనలో కోరింది. ఉదయం 9 గంటలకు గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ఆయన సమాజానికి చేసిన సేవలను అందరికీ తెలియజేయడం జరుగుతుందన్నారు.

## మంగళ, శనివారాల్లో 'హనుమాన్ దర్శన్' ప్రత్యేక బస్సు సర్వీసులు

**- ఉరవకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ బాలాజీదయాల్**

ఉరవకొండ, ఆగస్టు 3 ప్రభాతవార్త



ఉరవకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ బాలాజీదయాల్

శ్రావణ మాసం సందర్భంగా ఉరవకొండ ఆర్టీసీ డిపో నుండి మురిడి, నేమకల్లు, కసాపురం క్షేత్రాల్లోన్ని ఆంజినేయస్వాములను దర్శించుకోవడానికిగాను హనుమాన్ దర్శన్ ప్రత్యేక బస్సు సర్వీసులను ప్రారంభి స్తున్నట్లు డిపో మేనేజర్ బాలాజీదయాల్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేఖ రులతో మాట్లాడుతూ ఈనెల ప్రతిమంగళ, శని వారాలు 6,10,13,17,20, 24, 27, 31 తేదీల్లో హనుమాన్ దర్శన్ (సర్వీసు నంబర్: 52940) బస్సు ఉదయం 7 గంటలకు ఉరవకొండ నుండి బయలు దేరుతుందన్నారు. హనుమాన్ దర్శన్ బస్సులో పెద్దలకు 388, పిల్లలకు 194 రూపాయలను చార్జీగా వసూళు చేయడం జరుగుతుందన్నారు. ఇతర వివరాలకు డీయం మొబైల్ నంబర్ 99592 25861, టిఐ-3 73828 60019, శివ 73828 64181లకు సం ప్రదించాలన్నారు. భక్తులు హనుమాన్ దర్శన్ ప్రత్యేక బస్సు సర్వీసు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని డీయం బాలాజీదయాల్ కోరారు.

## సర్వ సభ్య సమావేశానికి ఎమ్మెల్యే

అగళి, ఆగస్టు 3 ప్రభాతవార్త

ఈ నెల 5వ తేది సోమవారం అగళి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఏఓ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్.రాజుతోపాటు, మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర తెలుగుదేశం ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి హాజరవుతారని జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి తెలిపారు. సర్వసభ్య సమావేశానికి జడ్పిటిసి, ఎంపిపిలతోపాటు సర్పంచులు, ఎంపిటిసిలు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

## విద్యార్థిని చితకబాదిన ఘటనపై విచారణ నిర్వహించిన విద్యాశాఖ అధికారులు

ధర్మవరం, ఆగస్టు 3 ప్రభాతవార్త



విద్యార్థి తండ్రి ప్రకాష్‌తో మాట్లాడుతున్న విద్యాశాఖ అధికారులు

పట్టణంలోని జీనియస్ బెస్ట్ ఫౌండేషన్ స్కూల్‌పై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కచ్చితంగా చర్యలు చేపడుతామని ఎంఈఓ-1 రాజేశ్వరి దేవి, ఎంఈఓ-2 గోపాల్‌నాయక్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం స్కూల్‌ను సందర్శించి ఈ నెల 2వతేది శుక్రవారం వివిధ వాట్సాప్‌లలో సోషల్ మీడియాలలో జీవిఎస్ బెస్ట్ ఫౌండేషన్ స్కూల్‌లో చదువుతున్న ఎల్కేజీ విద్యార్థి రిహాన్‌ను ఓ టీచర్ చితకబాదిన దృశ్యం చోటు చేసుకుంది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎంఈఓలు హుటాహుటిన పాఠశాల వద్దకు చేరుకొని దాదాపు రెండు గంటల సేపు విచారణ చేపట్టారు. ఈ విచారణలో వాస్తవాలు బయటపడ్డాయి. ఫిబ్రవరి 8వ తేదిన జరిగిన ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో విచారణ కొనసాగించడంజరిగింది. కరస్పాండెంట్‌ను, పాఠశాల హెచ్ఎంను, రిహాన్ తండ్రి సూర్యప్రకాష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇప్పుడు ఉన్న తరగతి టీచర్ అర్చనా స్టీఫెన్‌ను విచారించడం జరిగిందని, విద్యార్థిని అప్పట్లో ఉన్న టీచర్ చితకబాదిన సంఘటన వాస్తవమేనని విచారణలో తేలిందన్నారు. కానీ అప్పట్లో ఈ సంఘటన జరిగినప్పుడు కరస్పాంఎడంట్ అప్పటికప్పుడే టీచర్‌ని తొలగించడం జరిగిందని విచారణలో తెలిపారు. తాము చేపట్టిన ఎంక్వైరీ రిపోర్టును డీఈఓకు పంపడం జరుగుతుందన,ఇ ఆ తర్వాత జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పాఠశాలపై తగిన చర్యలు తీసుకుంటామని ఎంఈఓలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

దర్మవరం రూరల్, ఆగస్టు 3 ప్రభాతవార్త



మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

పట్టణంలో కేతిరెడ్డి కాలనీలో నివాసం ఉంటూ భవన కార్మికుడిగా నాగరాజు, కుటుంబ పోషణ చేసుకునేవాడని ఇటీవల వారం రోజుల క్రితం అనారోగ్యంతో నాగరాజు మరణించిన విషయం ఆలస్యంగా తెలుసుకున్న భవనన ఇర్మాణ సంఘం అధ్యక్షులు ముక్తం ఈశ్వరయ్య మృతి కుటుంబానికి వెళ్లిప్రగాఢ సానుభూతిని తెలిపి 5వేలు రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో భవన నిరామణ కార్మిక సంఘం సభ్యులుఎంబా లింగన్న, సుంకు సుధాకర్, మణిదీప్, మాబువలి, గోవింద తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డలపాలిట అమృతం

అగళి, ఆగస్టు 3 ప్రభాతవార్త



తల్లిపాల వారోత్సవాలు జరుపుతున్న దృశ్యం

తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం ఎంఎం పాళ్యంలో జరిగింది. ఐసిడిఎస్, ఆరోగ్య శాఖ ఉమ్మడిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లీలావతి, సిహెచ్ఎన్ లక్ష్మీదేవి మాట్లాడుతూ.. తల్లిపాలు శ్రేష్టమైనవని, అవి అమృతంతో సమానమని, చంటి పిల్లలకు తల్లిపాలు అందించాలన్నారు. తల్లిపాలు బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు తాగించాల న్నారు. ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే ఇవ్వాలని ఆరు నెలలు నిండిన తర్వాత తల్లిపాలతోపాటు అదనపు ఆహారం ఇవ్వాలన్నారు. రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు తాగించాలని లీలావతి తెలిపారు. తల్లిపాలు చిన్నారులకు శ్రీరామరక్ష అన్నారు. తల్లి బిడ్డకు ఆ పాలు సేవిస్తే అనుబంధం పెరుగుతుందన్నారు. సంవత్సరంలోపు పాలు ఇవ్వడం ద్వారా వారిలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. వీటిని ముర్రుపాలు అని కూడా అంటారు. గర్భంగా ఉన్నప్పటి నుంచి కాన్పు అయ్యే వరకు ఎలాంటి టీకాలు ఇవ్వాలని, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. .ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ జయమ్మ, శిరీష, రమాదేవి, సావిత్రమ్మ, నర్సమ్మ, రంగమ్మ, శోభ, శిల్పా, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## మోరుబాగిలులో తల్లిపాల వారోత్సవాలు

గుడిబండ, ఆగస్టు 3 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కమలమ్మ

మండల పరిధిలోని మోరుబాగిలు గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మోరుబాగిలు మెడికల్ ఆఫీసర్ భారతి మాట్లాడుతూ.. బిడ్డ పుట్టిన అరగంటలోపు తల్లిపాలు ఇవ్వాలని అలాగే ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఇతర ఆహారం ఇవ్వకూడదని అన్నారు. అదే విధంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కమలమ్మ మాట్లాడుతూ.. తల్లి మంచి పోషకాహారం తీసుకోవాలని దానివలన బిడ్డకు సరిపడా పాలు అందుతాయని అలాగే అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని తల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమ్మాజమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ గోపమ్మ, ఎఎన్ఎం రేవతి, ఎంఎల్‌హెచ్ ముత్యాలమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు రేణుక, శైలజ, సవితమ్మ తదితర గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన

గుంతకల్లు, ఆగస్టు 3 ప్రభాతవార్త



తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తున్న దృశ్యం

తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని కసాపురం, నాగసముద్రం గ్రామాల్లోని అంగన్‌వాడి సెంటర్లల్లో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పించారు. అప్పుడే పుట్టిన శిశువుకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమన్నారు. ప్రతి తల్లి బిడ్డకు తల్లిపాలు పట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నవీన్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పుష్పావతి, అంగన్‌వాడివర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబర్చిన బాలుడికి ప్రశంస

**- బాలుడిని అభినందించిన పరిటాల శ్రీరామ్**



బాలుడిని సన్మానిస్తున్న పరిటాల శ్రీరామ్

ధర్మవరం రూరల్, ఆగస్టు 3 ప్రభాతవార్త

13 ఏళ్ల వయస్సులోనే ఒక భిన్నమైన సైకిల్ తయారు చేసిన బాలున్ని ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ప్రశంసించారు. ఇటీవల ప్రభుత్వ కళాశాల గ్రౌండ్‌లో హాకీ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి హాజరైన శ్రీరామ్ అక్కడ ఒక బాలుడు తక్కుతున్న సైకిల్ చూసి పలకరించాడు. అది సహజంగాఉండే సైకిల్ లా కాకుండా ప్రత్యేకంగా కొన్ని పార్టులతో తయారు చేసినట్లు గుర్తించారు. వెంటనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. 19వ వార్డుకు చెందిన ముబారక్ 8వ తరగతి వరకు చదివి ఆర్థిక పరిస్థితుల వల్ల చదువును మధ్యలో వదిలేసి ఆటో మెకానిక్‌షాపులో పని చేస్తున్నాడు. ఈక్రమంలో తమకు ఒక భిన్నమైన సైకిల్ యారు చేయాలని భావించాడు. తనకున్న తెలివితేటలతో కొన్ని పాత పార్టులు తీసుకుని అద్భుతంగా సైకిల్ తయారు చేశారన్నారు. చిన్న వయస్సులోనే ప్రతిభ కనబర్చిన ముబారక్‌ను అభినందించి, పూలహారం వేసి సన్మానం చేశారు. భవిష్యత్తులో ఏ అవసరం ఉన్నా తనని సంప్రదించవచ్చని ఆ బాలునికి శ్రీరామ్ భరోసా ఇచ్చారు. దీంతో ముబారక్ తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సంధా రాఘవ కేశిగాళ్ల శ్రీనివాసులు, రాఘవరెడ్డి, పురుషోత్తం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిహెచ్ఎస్ పిల్లల పల్లిలో ఉచిత ఎస్ఎస్‌సి స్టడీ మెటీరియల్ పంపిణీ



ఉచిత మెటీరియల్‌ను చూపుతున్న విద్యార్థులు

బ్రహ్మసముద్రం, ఆగస్టు 3 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం, పిల్లలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం, స్ఫూర్తి ఫౌండేషన్ వారి తరపున శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబ జన్మదినోత్సవం సందర్భంగా 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉ చిత స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంజరిగింది. ఈ కార్యక్రమంలో టిఎన్టఇయుఎస్ సభ్యులు రమేష్‌చౌదరి, స్ఫూర్తి ఫౌండేషన్ అధినేత నరసింహులు, ఉపాధ్యాయులు మధుసూధన్, మధు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నది. మెటీరియల్ ఉపయోగించుకుని 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించాలని వక్తలు అభిప్రాయ పడ్డారు. ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీపై పదవ తరగతి విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఈ నెల 5న నిర్వహించే కలెక్టర్ ఆఫీస్ ధర్నాను జయప్రదం చేయండి

**- సిఐటియు నాయకులు**

ధర్మవరం, ఆగస్టు 3 ప్రభాతవార్త

ఈ నెల 5వ తేదిన కలెక్టర్ ఆఫీస్ వద్ద జరగబోయే ఆందోళన కార్యక్రమాన్ని కార్మిక సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయానలి సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు కార్యాలయంలో వారు సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం సిఐటియు మండల కన్వీనర్ జేవి రమణ, సీనియర్ నాయకుడు ఎస్‌హెచ్ బాషా, ఆయుబ్‌ఖాన్, మండల కో కన్వీనర్ డి.చంద్రకళ, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కార్యదర్శిలు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ, ఐకెపి, ఫీల్డ్ అసిస్టెంట్లు, మధ్యాహ్న భోజన పథకం, మున్సిపల్ ఇంజినీరింగ్ తదితర రంగాల కార్మికులపైన అధికార పార్టీకి సంబంధించిన కొంత మంది నాయకులు దాడులకు పాల్పడుతూ కార్మికులపైన అనవసరంగా అధికారులకు ఫిర్యాదులు చేయడం దారుణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు ప్రసాద్, అంగన్‌వాడీ ప్రాజెక్టు లీడర్స్ పోతక్క, అరుణ, మమత, చంద్రకళ, కవితా తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌కలెక్టర్‌ను సన్మానించిన నాయకులు

అమరాపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త



సబ్‌కలెక్టర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

అమరాపురం మండలానికి వక్క మార్కెటింగ్, ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటు చేయడానికి స్థల పరిశీలన నిమిత్తం శనివారం వచ్చిన పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వభరత్‌ను మడకశిర వక్క, సుగంధ ద్రవ్యాల కంపెనీ చైర్మన్ ఉగ్రనరసింహ, డైరెక్టర్ ప్రకాష్‌లు శనివారం శాలువా, పూలమాలలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతంలోని వక్క, తమలపాకు రైతుల వివరాలతో పాటు ప్రస్తుతం మార్కెట్ సౌకర్యం లేక రైతుల ఇబ్బందులను సబ్‌కలెక్టర్‌కు వివరించారు. అనంతరం తోటలను సబ్‌కలెక్టర్ రైతుల సమక్షంలో పరిశీలించారు.

## రేషన్ పంపిణీ ప్రాంభం చేసిన నాయకులు



సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

అమరాపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త

మండలంలోని నాగోనపల్లి, కాచికుంట గ్రామంలో నూతనంగా ఎంపికైన డీలర్ షాపు ద్వారా నిత్యావసరసరుకులు పంపిణీని మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్‌పిటిసి నరసింహమూర్తి, శివరుద్రప్ప, ఎస్‌సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు జయకుమార్, స్థానిక నాయకులు శనివారం ప్రారంభించారు. ప్రజలకు ప్రభుత్వ నిబంధనల మేరకు రేషన్ పంపిణీ చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మంజునాథ్, మాజీ ఎంపిటిసి శివకుమార్, రఘు, నవీన్, రామచంద్రప్ప, డీలర్ నాగరాజు, జయన్న, స్టూడియో హనుమంతు, కృష్ణమూర్తి, బూత్ ఇన్‌చార్జ్ రఘు, బిసి సెల్ మంజునాథ్, వీరలింగప్ప, తదితరులు పాల్గొన్నారు.

05ATP03_05ATP03.qxd 03-08-2024 PM 11:00 Page 1



## కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

**ఓబుళదేవరచెరువు, ఆగస్టు 3, ప్రభాతవార్త**

జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ, ఆశా, మిడ్‌డే మీల్స్ ఇతర కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులపై రాజకీయ వేదింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ ఈనెల 5న తలపెట్టిన కలెక్టరేట్ ముట్టిడిని విజయవంతం చేయాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఐటిఐ సమీపంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మినారాయణ మాట్లాడుతూ.... ఎక్కడ చూసినా చిరుద్యోగులపై రాజకీయ వేదింపులు అధికమయ్యాయన్నారు. అధికార మార్పిడి జరిగిన ప్రతి సారి ఇలాంటి చర్యలు పునరావృతం అవుతూనే ఉన్నాయన్నారు. చిరుద్యోగులపై రాజకీయ వేదింపులకు గురిచేయడం సమంజసం కాదన్నారు. వీటిని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కనుక సిఐటియు అనుబంధ కార్మికులు కలెక్టరేట్ ముట్టడికి తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు శ్రీరాములు, కుళ్లాయప్ప, శ్రీనివాసులు, శ్రీకాంత్ అంగన్‌వాడీ నాయకులు రంగమ్మ, ఆశీర్వాదమ్మ, మణిమాల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

- పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులు



కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

**శింగనమల, ఆగస్టు 3 ప్రభాతవార్త**

శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ జన్మదిన వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ఆ పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా పలు మండలాల్లో అభిమానులు రక్తదాన శిబిరం, ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అంతేకాకుండా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల సహాకులకు భోజన వసతిని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, జిసి బాబు, మాజీ మండల కన్వీనర్ చితంబర దొర, పెరవలి చిదానందనాయుడు, గుర్రం లక్ష్మినారాయణ, తరిమెల విజయ్, కాయల రమణయాదవ్, బాషా, బాలరెడ్డి, చెన్నయ్య, ప్రతాప్, దైవయత్నం, నారాయణస్వామి, సుదర్శన్, కోయగూర పెద్దన్న, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పుట్టిన బిడ్డకు తల్లిపాలు తాగించాలి

- ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవి



తల్లిపాల వారోత్సవాలలో సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ హెల్త్ సిబ్బంది

**తనకల్లు, ఆగష్టు 3, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గందోడివారిపల్లి, బాలసముద్రం, తనకల్లులోని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవమ్మ ఆధ్వర్యంలో తవళం గ్రామ సచివాలయం నందు గర్బవతులు మరియు తల్లులకు తల్లిపాలు ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. ప్రతి ఒక్క సంవత్సరం ఆగష్టు నెలలో 1వ తేది నుండి 7వ తేదివరకు ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. బాలింతలకు తల్లిపాలు ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ మురిపాలును బిడ్డ పుట్టిన 30 నిమిషాల నుండి 1 గంట లోపు పాలు త్రాగించాలని, తల్లిపాలలో వ్యాధినిరోధక శక్తి ఎక్కువగా ఉండి పిల్లలకు జబ్బులు రాకుండా శ్రీరామ రక్షగా పనిచేస్తాయని తెలియజేశారు. అదేవిధంగా ప్రతి తల్లి 6 నెలల వరకు తల్లిపాలు బిడ్డకు ఇవ్వాలి, 6 నెలల తరువాత తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారాన్ని ఇవ్వాలని తెలియజేశారు. అంగన్‌వాడీ సెంటర్‌లో ఇచ్చే ప్రతి అనుబంధ ఆహారాన్ని తీసుకొని తల్లిబిడ్డ ఆరోగ్యంగా ఉంవాలని కోరడం జరిగింది. అలాగే బాలసముద్రం సచివాలయం నందు కూడా తల్లిపాలు వారోత్సవం జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవమ్మ, వైద్య సిబ్బంది టి.మంజుల,జి.ముసల్‌రెడ్డి, ఏఎన్ఎం లక్ష్మీ నరసమ్మ, సెక్రటరీ ఎస్. ధనుంజయ, అంగన్‌వాడీలు, ఆశవర్కర్లు, గరభ్రవతులు, బాలింతలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా కుంచె నాగేంద్రప్రసాద్ జన్మదినం



పూలమాలలో సత్కరిస్తున్న అభిమానులు

**తనకల్లు, ఆగష్టు 3, ప్రభాతవార్త:**

తనకల్లు మండలానికి చెందిన టిడిపి మండల ప్రదాన కార్యదర్శి కుంచె నాగేంద్రప్రసాద్ జన్మదినాన్ని ఆయన మిత్రబృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాతోటి మిత్రులకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మనమందరం ప్రతి నాయకుడు, కార్యకర్తలు పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని, కుల,మత బేధాలు లేకుండా అందరికీ న్యాయం చేసే విధంగా ప్రతి ఒక్కరూ గ్రామాలలో సహకరించాలని, కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు మంచి పేరు తేవాలని ఆయన కోరారు.

## అకౌంట్‌లో డబ్బు మాయం

**ఓబుళదేవరచెరువు, ఆగష్టు 3, ప్రభాతవార్త**

బ్యాంకు అకౌంట్‌లో భద్రంగా ఉందనుకున్న డబ్బు క్షణాల్లో మాయం అవుతోన్న సంఘటనలు కోకోల్లలు. టెక్నాలజీ సహాయంతో సైబర్ నేరగాళ్లు క్షణాల్లో డబ్బును దోచేస్తున్నా వాటిని బ్యాంకర్లు రికవరీ చేయడంలో విఫలం అయినట్లు వినియోగదారుల నుంచి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. తాజాగా ఓడీసి ఎస్‌బిఐ శాఖలో నల్లమాడ మండలం రెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న లక్ష్మన్న ఖాతా నుంచి జూలై 31న రూ 2 వేలు, రూ 20000 వేలు డ్రా అయింది. ఈ విషయంమై బ్యాంకు అధికారులను సంప్రదించగా యోనో యాప్ నుండి యం చంద్రకళ, హాస్టల్ వార్డన్, గుత్తి అకౌంట్‌కు జమ అయినట్లు గుర్తించారు. తన ప్రమేయం లేకుండా ఖాతాలోని డబ్బును ఎలా ఇతర ఖాతాలకు నగదు బదిలీ ఎలా జరిగిందని వెంటనే సోమ్మును రికవరీ చేయలాని బ్యాంకు అధికారులకు, పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేసినా రికవరీ విషయంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని భాదితుడు శనివారం ప్రభాతవార్త విలేఖరితో మొరపెట్టుకున్నాడు. జాతీయ బ్యాంకులోనే డబ్బుకు భద్రత లేకపోతే ఎలా అంటూ తన ఆవేదనను వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా బ్యాంకు అధికారులు సబైర్ నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టి వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పు

- రాజ్యాంగ నిర్మాతకు పాలాభిషేకం



డాక్టర్ బిఆర్ అంబెద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎస్సి కాలనీవాసులు

**నల్లచెరువు,ఆగష్టు 3, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ఎస్సి కాలనీ నందు ఆర్‌డిటి భవనం నందు కాలనీవాసులు అందరూ కలిసి భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబెద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా ఎదురుచూస్తున్న ఏబిసిడి వర్గీకరణను సుప్రిం కోర్టు ఆమోదించిందని, రాష్ట్ర నలుమూలల్లో ఉన్న మాదిగలందరూ సంబరాలు జరుపుకుంటున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అనేక పోరాటు చేశారన్నారు. ఆ పోరాటంలో ఎంతో మంది ప్రాణాలు కూడా అర్పించారని గుర్తు చేశారు, దాని ఫలితమే ఎస్సి వర్గీకరణ సుప్రీం కోర్టు తీర్మాణమన్నారు. సుప్రీం కోర్టు తీరు ్వ వెల్లడించడం మాదిగల చారిత్రక విజయమని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గంగాద్రి, శంకర, శేఖర్, నాగరాజు, గంగాద్రి, వేమనారి, అశోక్, యోగేశ్వర్, నరసింహులు, అంజి, హరిప్రసాద్, రెడ్డిభాస్కర్, పివి రావు, ఉత్తన్న, గంగాద్రి, బాలవీర్, సంతోష్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష

- సూపర్‌వైజర్ రఫీఉన్నీసా



తల్లిపాల ఆవశ్యకతను తెలియజేస్తున్న సూపర్‌వైజర్ రఫీఉన్నీష

**నల్లచెరువు,ఆగష్టు 3, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని తలమర్లవాండ్లపల్లి గ్రామ పంఛాయతీలోని ఎర్రగుంట్లపల్లి అంగన్‌వాడీ కేంద్రం నందు తల్లిపాల వారోత్సవాలలో భాగంగా సూపర్‌వైజర్ రఫీఉన్నీసా ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రం నందు గర్భవతులకు, బాలింతలకు, తల్లులకు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రఫీఉన్నీసా మాట్లాడుతూ బిడ్డ పుట్టిన మొదటి గంటలోపే తల్లిపాలు, ముర్రుపాలు పట్టాలన్నారు. ఇవి బిడ్డకు అమృతం లాంటి వని వివరించారు. తల్లిపాలు సంపూర్ణఆహారం వాటిలో బిడ్డకు అవసరమైన అన్ని పోషకాలు ఉంటాయనీ, అలాగే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఆమె తెలియజేశారు. 0.6 నెలల వరకు తల్లిపాలను మాత్రమే త్రాగించాలన్నారు. 6 నెలల నిండిన తర్వాత అనుబంధ పోషకాహారంతో పాటు తల్లిపాలు కూడా ఇవ్వాలన్నారు. పాలు ఇవ్వకపోతే తల్లులకు బ్రెస్ట్ క్యాన్సర్‌కు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. తల్లిపాలు క్రమం తప్పకుండా త్రాగితే పిల్లలు అనారోగ్యానికి గురికాకుండా తయారవుతారని సూచించారు. తల్లిపాలు ముద్దు... డబ్బాపాలు వద్దు, తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష, ముర్రుపాలు ఆరోగ్యం అంటూ నినాదాలు పలికారు. అదేవిధంగా ఐసిడిఎస్ సింబల్ ద్వారా పౌష్టికా హారం పదార్థాలు ప్రదిర్శించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌యం చెన్నకేశవులు, అంగన్‌వాడీ కార్యకర్తలు కుల్లాయమ్మ, ధనమ్మ, లక్ష్మీదేవి, షాహిదా, రోజా, గాయిత్రి, గర్భవతులు తల్లులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకోదండరామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**అమడగూరు, ఆగష్టు 3 ప్రభాతవార్త**



శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయ స్వామిని అలంకరించిన దృశ్యం

మండలంలోని ఏ.కొత్తపల్లి బొబ్బిలికోట గ్రామంలో వెలసిన శ్రీకోదండరామస్వామి ఆలయంలో, శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో మహమ్మదాబాద్ పిచ్చలకొండ వీరాంజనేయస్వామి ఆలయంలో, అమడగూరు పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు గురురాఘవేంద్రనందన్ స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని టెంకాయలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. హాజరైన భక్తులకు అర్చకులు పంచామృతం, ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## అనంత రూరల్‌లో మొట్టమొదట క్లోరినేషన్ విధానాన్ని తీసుకవస్తాం

- డియల్,పిఓ సుమన జయంతి,కార్యదర్శి హిదయతుల్లా.

**అనంతపురం రూరల్,ఆగస్టు03ప్రభాతవార్త:**

అనంత రూరల మండలం కక్కలపల్లిలో మొట్టమొదట క్లోరినేషన్ విధానాన్ని తీసుకవస్తాని, డియల్,పిఓ సుమన జయంతి,కార్యదర్శి హిదయతుల్లా తెలిపారు.శనివారంఅనంత రూరల్ మండలంలోని కక్కలపల్లి పంచాయితీలో డియల్,పిఓ సుమన జయంతి,కార్యదర్శి హిదయతుల్లా కలిసి సందర్శించి ఓడియఫ్ ప్లస్ సర్వే మరియు ఓహెచ్‌ఎస్ఆర్ ట్యాంక్ మైక్రో ఇరిగేషన్ వెంచర్ సిస్టం ద్వారా క్లోరినేషన్ విధానాన్ని ఆమె పరిశీలించారు.ఈసందర్భంగా వరు మాట్లాడుతూ అనంత రూరల్ మండలంలో మొట్ట మదట సారిగా కక్కలపల్లిరూరల్‌లో క్లోరినేషన్ విధానాన్ని తీసుకవంచి నీటీ విధానాన్ని పరిశీలించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆమె కార్యదర్శితో కలసి పంచాయతీ లోని వీధిలో పరిరాలను పరిశీలించడం జరిగింది.





అనంత రూరల్‌లో కోరినేషన్ విధానాన్ని పరిశీలించిస్తున్న అధికారులు

## మండల సమస్యలు ఎస్‌సి కమీషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లిన ఎస్‌సి ఆర్మీ ప్రెసిడెంట్

**యాడికి, ఆగష్టు 3 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఎస్‌సి కమీషన్ చైర్మన్ మారుమూడి విక్టర్‌ప్రసాద్‌ను శనివారం కర్నూల్ జిల్లాలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు రాష్ట్ర ఎస్‌సి ఆర్మీ ప్రెసిడెంట్ ఎం.కిషోర్ తెలిపారు. అనంతపురం జిల్లాలోని పలు సమస్యలు, యాడికి మండలంలోని ప్రధాన సమస్యలపై విక్టర్‌ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లినట్లు కిషోర్ తెలిపారు. అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు కిషోర్ తెలిపారు.



ఏపి రాష్ట్ర కమీషన్ చైర్మన్‌తో కిషోర్

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న తేదేపా నాయకులు

**యల్లనూరు, ఆగష్టు 3 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియచేస్తూ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంకా ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, అలాగే మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దొడ్లో రామాంజినేయులు, జిల్లా రైతు ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌నాయుడు, టిడిపి నాయకులు కొత్తమిద్దె వెంకటరమణ, రామకృష్ణారెడ్డి, సదాశివరెడ్డి, సుబ్బారెడ్డి, వేణుగోపాల్ నాయుడు, వీరభూషణ్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## వరుణుడి కరుణ కోసం ప్రత్యేక ప్రార్థనలు



విరాటపర్వం పఠిస్తున్న దృశ్యం

**యాడికి, ఆగష్టు 3 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీచెన్నకేశస్వామి ఆలయంలో శనివారం వరుణదేవుని కరుణ కోసం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. వరుణుడు కరుణించి రైతులు పంట పొలాలు సాగుచేసి పంటలు బాగా పండా లని కోరుతూ మహా భారతంలోని మహాఘట్ట మైన విరాటపర్వం పఠనం చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, రైతులు, భక్తులు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుస్తులు పంపిణీ



వృద్ధులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**తాడిపత్రిఅర్బన్, ఆగష్టు 3 ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీనివాసపురంలో వున్న శ్రీశివకృష్ణసాయి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పుట్లూరు మండల తేదేపా నాయకులు దుస్తులు పంపిణీ చేశారు. శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ జన్మదినాన్ని పురస్కరించుకుని వారు ఆశ్రమంలోని వృద్ధులకు చీరలు, పంచెలు అందించడంతో పాటు వారికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సుదర్శన్‌నాయుడు మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ప్రజాక్షేత్రంలో మరిన్ని పదవులు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శివశంకర్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, లక్ష్మయ్య, రమేష్‌బాబు, నాగేశ్వర్‌రెడ్డి, రవిచంద్రనాయుడు, వెంకటరమణ, వెంకటనాయుడు, పెద్దయ్య, దస్తగిరి, భాస్కర్‌నాయుడు, కుళ్లాయప్ప, రామాంజినేయులు, చంద్ర, పెద్దిరాజు, రామానాయుడు, శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కిషోర్ కుమార్ హిందీ గీతాల సంగీత విభావరి

- గాతా రహే మేరా దిల్ నిర్వహణ

**అనంతపురం న్యూటౌన్, ఆగష్టు 3 ప్రభాతవార్త**

స్థానిక లలిత కళాపరిషత్ వారి సౌజన్యంతో ప్రముఖ హిందీ చలన చిత్ర నేపథ్య గాయకులు కిషోర్‌కుమార్ 95వ జయంతిని పురస్కరించుకుని లలిత కళాపరిషత్ ఓపెన్ ఆడిటోరియంలో ఈ నెల 4న (ఆదివారం) సాయంత్రం 6 గంటలకు కిషోర్‌కుమార్ పాడిన హిందీ సినీ గీతాల విభావరిని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పాల సముద్రం నాగరాజ్, ప్రొఫెసర్ డాక్టర్ సుధాకర్‌రాబు, గాయకులు రామాంజి ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్యక్రమంలో అత్యంత ప్రజాదరణ పొందిన హిందీ సినిమా పాటలను పలువురు గాయకులు పాడి వినిపిస్తారని, కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే అని నగరంఓలని హిందీ గీతాభిమానులు, ఉద్యోగస్తులు, యువకులు అందరూ పాల్గొనాలని వారు తెలిపారు.

## శింగనమల మండల తహశీల్దారుగా బ్రహ్మయ్య



**శింగనమల, ఆగష్టు 3 ప్రభాతవార్త**

శింగనమల మండల తహశీల్దారుగా బ్రహ్మయ్యను నియమించినట్లు కలెక్టర్ ద్వారా ఉత్తర్వులు వెలువడ్డాయి. ఎన్నికల ముందు రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని గుమ్మఘట్ట మండల తహశీల్దారుగా ఆయన విధులు నిర్వహించారు. ప్రస్తుతం జరిగిన తహశీల్దారు బదిలీలలో శింగనమల తహశీల్దారుగా ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న విద్యార్థులు

**పుట్లూరు, ఆగష్టు 3 ప్రభాతవార్త**

మండలంలోని కడవకల్లు గ్రామంలో మండల తేదేపా నాయకుల ఆధ్వర్యంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని విద్యార్థులచేత కేక్ కట్ చేయించారు. అనంతరం హాజరైన వారికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. అదేవిధంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తేదేపా నాయకులు ఎల్‌కె చెన్నారెడ్డి, పుల్లారెడ్డి, గోవర్ధనరాజు, బ్రహ్మయ్య, ప్రసాదునాయుడు, శివనారాయణరెడ్డి, మల్లికార్జునరెడ్డి, జయరామిరెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, శివరామయ్య, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శాఖాంభరి అలంకరణలో శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారు



శాఖాంభరీ అలంకరణలో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారు ←

ప్రత్యేక అలంకరణలో ఉత్సవ విగ్రహం →



**నల్లచెరువు,ఆగష్టు 3, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని శ్రీకన్యకా పరమేశ్వరీ దేవస్థానం నందు వాసవి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆషాడమాసం సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు అమ్మవారికి ప్రత్యేక శాఖాహార ఆకుకూర, కూరగాయలు ప్రత్యేకంగా అమ్మవారిని అలంకరి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ పూజా కార్యక్రమానికి ఉభయదారులు పడమూరి రామలింగయ్యశెట్టి, కుటుంబ సభ్యులు, ఆర్యవైశ్య సేవా సంఘం సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## ప్రతిభకు న్యాయశాస్త్రం పట్టా

**యాడికి, ఆగష్టు 3 ప్రభాతవార్త**

యాడికి గ్రామానికి చెందిన సర్పంచు పందు అనురాధ, శ్రీరాములు దంపతుల కుమారుడు పందు వంశీకృష్ణ శనివారం అమరావతి హైకోర్టు ప్రాంగణంలో న్యాయశాస్త్రం పట్టా అందుకున్నట్లు శ్రీరాములు తెలిపారు. విజయవాడ న్యాయ శాస్త్రం కళాశాలలో మూడు సంవత్సరాల పాటు న్యాయశాస్త్రం అభ్యసించిన పందు వంశీకృష్ణ విశేష ప్రతిభ కనబరిచి సీనియర్ న్యాయవాది అబిబూర్లల్ చేతుల మీదుగా న్యాయశాస్త్రం పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా యాడికి పట్టణానికి చెందిన పలువురు, విద్యావేత్తలు వంశీకృష్ణను అభినందించారు.



న్యాయశాస్త్రం పట్టా అందుకుంటున్న పందు వంశీకృష్ణ

## నేడు ఉచిత గుండె వైద్యశిబిరం



మాట్లాడుతున్న సంస్థ సభ్యులు

**యాడికి, ఆగష్టు 3 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కోన రోడ్డులో వున్న శ్రీవివేకానంద ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉదయంన 10 గంటలకు విశాలాక్షి ఖాదీ శిల్ప్స్ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సంస్థ సభ్యులు తెలిపారు. ఈ వైద్యశిబిరంలో ఉచితంగా జిఆర్‌బిఎస్, బిపి, ఇసిజి, 2డి ఏకో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. హాజరైన వారికి ప్రత్యేక వైద్య బృందం వారిచే పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సంస్థ సభ్యులు ఆదిరెడ్డి, రామాంజినేయులు, నారాయణస్వామి కోరారు.

## రైతులు ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలి



పంటలను ఈ క్రాఫ్ బుకింగ్‌చేస్తున్న వ్యవసాయశాఖ సిబ్బంది

**బుక్కరాయసముద్రం ఆగష్టు 3 ప్రభాతవార్త**

ఖరీఫ్ సీజన్లో రైతులు సాగచేసిన పంటలను ఈ క్రాఫ్ బుకింగ్ చేసుకోవాలని వ్యవసాయశాఖ ఎడి రవి తెలియజేశారు.శనివారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని రేకులకుంట గ్రామంలోని రైతు రామచంద్ర పొలంలోని మొక్కజొన్న పంటను వ్యవసాయ సహాయకురాలతో ఈ క్రాఫ్ బుకింగ్‌చేయించారు.ఈ సందర్భంగ ఆయన మాట్లడుతూ రైతులందరు తప్పని సరిగ ఈ క్రాఫ్ బుకింగ్ చేసుకోవాలన్నారు.రైతులు దరఖాస్తు ఫారంతోపాటు ఆధార్‌కార్డు,ఇటీవల తీసుకున్న 1బి,పట్టాదారు పాసుపుస్తకం,సెల్‌ఫోన్‌నంబర్ తప్పనిసరిగ తీసుకరావాలన్నారు.ఈ క్రాఫ్ బుకింగ్ తో ఇన్సూరెన్సు,పంటలకు మద్దతుధర తో కొనుగోలు,ప్రకృతి వైపరీత్యాలకు నష్టపరిహారం,ఇన్‌పుట్ సబ్సిడి మొదలగునవి వర్తిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల వ్యవసాయాదికారి శ్యామ్ సుందర్‌రెడ్డి,విస్తరణ అధికారి జ్ఞానజ్యోతి, రైతుసేవాకేంద్రం సహాయకురాలు జ్యోష్ణ,తిరుమలేష్, గ్రామరైతులు తదితిరులు పాల్గొన్నారు.

